## ప్రతి పాత్రికేయునికి నివేశన స్థలం




- మచిలీపట్నం ప్రెస్‌క్లబ్‌కు 5 సెంట్లు స్థలం
- మచిలీపట్నం మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర
- మీడియా మిత్రులతో కలిసి క్రాకర్స్ కాల్చిన మంత్రి రవీంద్ర

వివరాలు 2లో...

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 2 నవంబర్ 2024 పేజీలు 8

## ఇంటి ముందు ఉన్న
# బుల్లెట్ ఉందా లేదా?





- నగరంలో మాయమతున్న బుల్లెట్‌లు
- ఈ వరుస దొంగతనాలను నియంత్రించలేరా?
- నగరంలో ఉన్నా సీసీ కెమెరాలు పని చేయడం లేదా ?
- టెక్నాలజీ వినియోగంలో, దొంగలను గుర్తించడంలో పోలీసులు విఫలం అవుతున్నారా?
- సీపీ దృష్టి సారించాలని వేడుకుంటున్న వాహనయజమానులు

**(విజయవాడ క్రైం, మేజర్ న్యూస్)**

'ఎప్పుడొచ్చాం కాదన్నయ్య బుల్లెట్ దిగిందా? లేదా?' ఈ డైలాగ్ ఓ ప్రముఖ తెలుగు చిత్రం లోనిది. తెలుగు ప్రజల అందరికి ఈ డైలాగ్ బాగా పాపులర్.. కానీ ఇప్పుడు ఈ డైలాగ్ 'ఇంటి ముందు ఉన్న బుల్లెట్ ఉందా లేదా?' అనేది విజయవాడ నగర ప్రజల నోట ఇటీ వల విరివిగా వినివి స్తోన్న డైలాగ్ .. 'రాయల్ ఇన్ ఫీల్డ్ బుల్లెట్' ఒకప్పటి తరంలో ఈ బైక్ ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు.. రాను రాను బుల్లెట్ల తయారీ దేశ వ్యాప్తంగా నిలిచిపోయిన.. ఇప్పటికి వాహదారుల్లో ఆ బండికున్న మక్కు వ చూసి మరలా తయారీ మొదలు పెట్టారు. యువత దగ్గర నుంచి రిటైర్ట్ వయసొచ్చిన పెద్దవారి దాక ఈ బులెట్ ఈ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు.. ఈ బుల్లెట్ లను ఇష్టపడని వాహన చోదకులు లేరంటే అతిశయోక్తి కాదు.. కానీ ఈ ఇష్టం ఈఎంఐలు కట్టి మరి తీసుకునే వారితో పాటుగా, వాహనాలను దొంగలించే వారికి కూడా అంతే ఇష్టం ఉన్నట్లుగా తెలియవస్తోంది. ఇటీవల నగరంలో యధేచ్ఛగా జరుగుతోన్న బుల్లెట్ దొంగతనాలు ఈ విషయాన్ని నిజమని నిరూపిస్తున్నాయి.. అవును ఇంటి ముందు పార్క్ చేసిన బుల్లెట్ తెల్లారిపాటికి కనిపించకుండా పోతోన్నాయి.. అసలు ఈ బుల్లెట్ లను ఎవరూ మాయం చేస్తున్నారనేది ఇప్పటి వరకు బహిర్గతం కాని విషయం..

**ఎంతో ఖర్చుపెట్టి ఈఎంఐలు కడుతున్న బైక్ లు కనపడక కనీసం వాటి గురించి సమాచారం కూడా తెలియకపోవడంతో వాహనయజమానులు ఆందోళనకు గురవుతున్నారు.**

2



### పీఎం సూర్య ఘర్ పథక వినియోగాన్ని
# ప్రోత్సహించండి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని మిగతా 2లో...

### అర్హులైన పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
### మంత్రి రవీంద్ర



## దీపం-2కి
# శ్రీకారం

మచిలీపట్నం మేజర్ న్యూస్ : అర్హులైన పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీపం-2 పథకం క్రింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక 27వ డివిజను ఇనగుదురు పేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులతో మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## పీఎం సూర్య ఘర్ పథక వినియోగాన్ని ప్రోత్సహించండి

వినియోగించుకుని లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో శుక్రవారం ఉదయం ఆయన సబ్సిడీతో కూడిన సౌర విద్యుత్ పథకం వినియోగంపై విద్యుత్ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల ఖర్చులను తగ్గించుకునేందుకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కేంద్ర ప్రభుత్వ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన పరచాలని సూచించారు.జిల్లాలో కొన్నిచోట్ల విద్యుత్ వినియోగదారులు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకున్నప్పటికీ వెంటనే సౌకర్యం కల్పించకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, వచ్చే సమావేశం నాటికి మంచి పురోగతి సాధించాలని, పెండింగ్ దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఇది ఎంతో మంచి పథకం అని, ఒకసారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంవత్సరాల తరబడి దాని నుంచి లబ్ధి పొందవచ్చని చెబుతూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ముందస్తు ఖర్చు కోసం బ్యాంకులు సైతం రుణాలు మంజూరు చేస్తాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యుత్ వినియోగదారులను కోరారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం సత్యానందం, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, పీఎం సూర్య ఘర్ పథక నోడల్ అధికారి భాస్కరరావు, ఉద్యానవన శాఖ అధికారిణి జె జ్యోతి, ఎల్ డి ఎం జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పాత్రికేయునికి నివేశన స్థలం

**మచిలీపట్నం ప్రెస్ క్లబ్ కు 5 సెంట్లు స్థలం**

**మచిలీపట్నం మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**

**మీడియా మిత్రులతో కలిసి క్రాకర్స్ కాల్చిన మంత్రి రవీంద్ర**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గంలో పని చేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు నివేశన స్థలాలు ఇవ్వటంతోపాటు మచిలీపట్నం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 5 సెంట్ల స్థలం కేటాయిస్తానని రాష్ట్ర మైన్స్ %డ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. దీపావళి సందర్భంగా గురువారం ఉదయం మంత్రి రవీంద్ర తన నివాసంలో మచిలీపట్నం మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా పాత్రికేయులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి రవీంద్ర



క్రాకర్స్, స్వీట్ బాక్స్ లు అందజేశారు. ముందుగా పాత్రికేయులతో కలిసి క్రాకర్స్ కాల్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రధాన సమస్యగా ఉన్న నివేశన స్థలాల సమస్యపై త్వరలోనే జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్ తో చర్చించి పరిష్కరిస్తామన్నారు. అర్హులందరికీ నివేశన స్థలాలు ఇవ్వటంతోపాటు పక్కా గృహ నిర్మాణానికి ప్రోత్సాహం అందిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం మీడియా మిత్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటి ముందు ఉన్న బుల్లెట్ ఉందా లేదా?

(మొదటిపేజీ తరువాయి)

### పోలీసులు అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం లేదా?

అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకోవడంతో విజయవాడ పోలీసులంటే ముందుంగా ఉంటారు.. నగరమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా.. ఈ మధ్యకాలంలో ఫ్లైఓవర్ లపై ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్ ను క్రమబద్ధీకరించేందుకు డ్రోన్స్ ను కూడా వినియోగించుతున్నట్లు తెలిపారు. అయితే బైక్‌ల దొంగతనాలు జరిగిన తర్వాత వాహనాల దొంగలను పట్టుకునేందుకు ఉన్న సాంకేతికను ఎందుకు వినియోగించడం లేదనే చర్చ జరుగుతోంది.

### అలంకారానికే సీసీ కెమెరాలు ఉన్నాయా?



బెంజిసర్కిల్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసి వినియోగించని ట్రాఫిక్ సిగ్నల్స్

ఏ సిగ్నల్ చూసినా, ముఖ్యమైన రోడ్లు అన్ని చోట్లా ఎప్పటినుంచో విజయవాడ పోలీసుల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయబడి ఉన్నాయి. వాటిని నిరంతరం పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ ను కూడా పోలీసులు ఏర్పాటు చేశారు. అయితే ఈ సీసీ కెమెరాలు అన్ని చోట్ల పని చేయడం లేదని, కొన్ని చోట్ల లైవ్ ఫీడ్ కూడా ఉండదని, ఆ కారణంతోనే సిబ్బంది దొంగలను పట్టుకోవడంలో విఫలమవుతున్నారని వాహన యజమానులు అసహనంతో చెబుతున్నారు. టెక్నాలజీని మన పోలీసులు అందరి కంటే మెరుగ్గా వినియోగిస్తు నేరాలను అదుపు చేసేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నా కూడా ఆ టెక్నాలజీ ఊహించిన మేర వారికి ఉపయోగపడటం లేదని, సీసీ కెమెరాలు అలంకారానికే ఉన్నట్లుగా జరుగుతున్న దొంగతాలు, నేరాలు వీటికి సాక్ష్యమనే వాదన నగరమంతా వినిపిస్తోంది.

### ప్రారంభించడానికున్న మక్కువ వినియోగించడానికి లేదా?

ఆధునిక టెక్నాలజీని వినియోగం కోసం ఎంతో ఖర్చుపెడుతున్నారు. వాటిని అత్యంత ఘనంగా కూడా ప్రారంభిస్తున్నారు. కానీ వాటిని వినియోగం, భద్రతా, నిర్వహణలో మాత్రం వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.. ఇటీవల బెంజ్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో కొత్త కొత్త సిగ్నల్ ను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటి వరకు వాటిని వినియోగించకుండా పోలీస్ సిబ్బంది మాత్రమే ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తున్నారు. వినిగించనప్పుడు అక్కడ అసలు కొత్తవి పెట్టడం, ఆ పరికరాలను అయ్యో ఖర్చును ఎందుకు వృధా చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఎప్పటికప్పుడు వన్ వేలు, ఫ్రీ వేలు ఏర్పాట్లు చేస్తున్నారే కానీ, పరికరాల కోసం ప్రజల సొమ్మును ఖర్చు చేస్తూ వాటిని మాత్రం వినియోగించడం లేదని ప్రజలు, వాహన చోదకుల్లో తీవ్రంగా విమర్శిస్తున్నారు.

### సీపీ దృష్టి సారించాలి..

విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గాని, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో గాని ఇప్పటి వరకు పనిచేసిన పోలీస్ కమిషనర్ లు టెక్నాలజీతో పాటు సిబ్బందిని వినియోగించడంలో ప్రజల నుంచి ప్రశంసలను అందుకుంటూనే ఉన్నారు. ప్రశంసలు అందుకునే వారి ముందు వరుసలో ప్రస్తుత పోలీస్ కమిషనర్ కూడా ఉన్నారు. పని చేసే సిబ్బంది ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలోనూ, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పని చేసేలా వారిని ఎప్పటికప్పుడు సరైన మార్గంలో నడిపిస్తూ, పోలీస్ శాఖకు మార్గదర్శిగా నిలబడ్డారు. ప్రజలకు విశిష్ట సేవలందించేలా సిబ్బందిని సీపీ ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తూ వస్తున్నారు. దీనికి ఈ మధ్య ఎటువంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా ముగిసిన అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్రోన్ షో, దసరా మహోత్సవాలే నిదర్శనం.

టెక్నాలజీని వినియోగించి నేరాల నియంత్రించడంలో సీపీ సిబ్బందికి పూర్తి స్వేచ్ఛను కల్పించిన, వారు సరిగా వినియోగించడం లేదని జరుగుతున్న దొంగతనాలు తెలియజేస్తున్నాయి. సీపీ దృష్టి సారించి ముఖ్య కూడళ్లు, సిగ్నల్స్ వద్ద సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని, ఈ కారణంగా జరుగుతున్న దొంగతనాలను నియంత్రించాలని బాధిత వాహన యజమానులు సీపీని వేడుకుంటున్నట్లు తెలియజేశారు.

# దీపం-2 పథకానికి శ్రీకారం





(మొదటిపేజీ తరువాయి)



కలిసి లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ గావించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి మహానాడులో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే పథకానికి దీపావళి సందర్భంగా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో 1.08 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, వీరికి ఏడాదికి మూడు సిలిండర్ల చొప్పు న, ప్రభుత్వం ఏడాదికి 3 వేల కోట్ల రూపాయల వ్యయం భరిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అయినప్పటికీ సామాజిక పింఛన్లు మూడువేల నుండి 4 వేలకు ఒకేసారి పెంపు చేయడం, రాష్ట్రంలో 5.40 కోట్ల జనాభా ఉంటే, 65 లక్షల మందికి పింఛన్లు అందించడం సామాన్యమైన విషయం కాదన్నారు., హర్యానా రాష్ట్రంలో 2500 ఇస్తున్నారని, మన రాష్ట్రంలో పింఛన్లకు ఏడాదికి 33,000 కోట్లు వ్యయం భరిస్తూ ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల పాలిట అన్నపూర్ణగా గత ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్ లను ముఖ్యమంత్రి పునః ప్రారంభించారని అన్నారు. మంత్రి స్థానిక 27వ డివిజన్ ఫతుల్లాబాధలో రు.3.69 లక్షల వ్యయంతో సీసీ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు త్వరలో అందించినట్లు, పేదలకు కేవలం ఒక సెంటు కాకుండా, రెండు సెంట్లు ఇచ్చి ఇళ్ళు నిర్మిస్తామన్నారు. త్వరలో మెగా డీఎస్సీ ప్రకటించి 16,700 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు చదువుకున్న నిరుద్యోగులకు ప్రయోజనకరంగా త్వరలో మచిలీపట్నంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీన జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఎంఎస్ఎమ్ఈ ప్రోగ్రాం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ దీపావళి సందర్భంగా దీపం 2 పథకం క్రింద ముఖ్యమంత్రి ఒక్కో కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించి ఏడాదికి 2500 రూపాయల లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ పూర్వం మహిళలు కట్టెల పొయ్యితో ఊపిరితిత్తులు ఆస్తమా వంటి వ్యాధుల గురవుతూ ఇబ్బంది పడేవారని, అలాంటి పరిస్థితుల్లో 1999లో ప్రభుత్వం దీపం పథకం ప్రవేశపెట్టిందన్నారు రాను రాను గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని, ఈ దశలో మహిళలు పాత పద్ధతులకు వెళ్లకుండా ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. 2025 మార్చి 31 లోగా గ్యాస్ బుక్ చేసుకున్న వారికి గ్యాస్ సిలిండర్ ధర వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, నాలుగు నెలలకోసారి ఏడాదిలో మూడు సిలిండర్లు ఉచితంగా పొందవచ్చు అన్నారు. స్థానిక ప్రముఖ నాయకులు బండి రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఎంతగానో సంతోషించే పథకం, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, ఇలియాస్ పాష,సయ్యద్ ఖాజా, వెంకన్న, గోపు సత్యనారాయణ, తలారి సోమశేఖర్, అజీమ్ తదితర నాయకులతో పాటు, అధికారులు బందరు ఆర్డిఓ కే స్వాతి, డీఎస్ఓ వి పార్వతి, నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, స్థానిక కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు లబ్ధిదారు గృహాన్ని సందర్శించిన మంత్రి అనంతరం మంత్రి లబ్ధిదారు మహమ్మద్ సుల్తానా గృహాన్ని సందర్శించి ఉచితంగా అందించిన గ్యాస్ సిలిండర్ స్టౌ వెలిగించి ప్రారంభించారు.



## పేదల హృదయాలలో చిరస్థాయిగా సీఎం చంద్రబాబు

**కోడూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కోడూరు ఆరవ వార్డులో సంబంధిత అధికారులతో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్లు పెంచి పేదల హృదయాల లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు,పిల్లి మల్లికార్జున రావు, పెద్ది సుబ్బారావు, బత్తిన సుక్కయ్య కోడూరు పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరి, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్ :** బెజవాడ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు, నందిగామ బార్ అసోసియేషన్, న్యాయవాదుల ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లోని, ఘజియాబాద్ జిల్లా కోర్టులోని, న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరసన తెలియజేస్తూ, కోర్టు విధులను నందిగామ న్యాయవాదులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి అద్దంకి మణిబాబు, సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, సీనియర్ న్యాయవాది ఎర్రంరెడ్డి బాబు రావు, బండి మల్లికార్జునరావు,చావాలి సాంబశివరావు,బొబ్బిళ్లపాటి భాస్కర్ రావు, గోబేరు శివరామకృష్ణ,షేక్ సైదా,ఆనందం విజయ్,పులివర్తి కోటేశ్వర రావు, షైక్ ఆజాద్, మొగిలిచర్ల లక్ష్మీకాంత్,కృష్ణ ప్రసాద్, కస్తాల నూతన్, నూతక్కి తారా సింగ్, బలుసు పాటి సురేష్, వేల్పుల ప్రభాకర్ రావు, కురగంటి రాజీవ్ గాంధీ న్యాయవాదులు పాల్గొని కోర్టు విధులను బహిష్కరించి, నందిగామ కోర్టు భవన సముదాయములలో నిరసన తెలియజేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్:** భారత మొదటి గృహ శాఖామంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి కార్యక్రమం ఈరోజు రథం సెంటర్లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ మాట్లాడుతూ హైదరాబాద్ జునాఘడ్ సంస్థానా దీశులు తమ సంస్థానాలను భారతదేశంలో కలపకుండ తల ఎగరేసి భారత స్వాతంత్ర్యా ని ప్రశ్నిస్తే వాళ్ల పీచమనిషి భారతలో సంస్థానాలను కలిపిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దని అందుకనే భారతీయ జనతా పార్టీ స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఆయన స్మారకంగా పెట్టి ఈ దేశ యొక్క తన చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త సాంబశివరావు నందిగామ రూరల్ చందర్లపాడు మండల అధ్యక్షులు గంటా వెంకట్రావు, గుత్తా బాలకృష్ణ, సీనియర్ నాయకులు నరసింహారావు, వాచెస్పతి కామేశ్వరరావు మురుమురి నరసింహారావు, మహిళా నాయకులు కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం





**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ఎనిమిదవ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి తంగిరాల సౌమ్య సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు



**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కారణ బూతుడైన అమరజీవి పొట్టి శ్రీరాములుని స్మరిస్తూ నందిగామ లో ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాల సమర్పించి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ సువిశాల ఆంధ్రప్రదేశ్ ను కోరుతూ 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ కంకణ బద్ధుడై కదలాలని అన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించినశ్రీ పొట్టి శ్రీరాములు వంటి అమరజీవులందరి త్యాగఫలాన్ని నేటి యువతరం స్మరించుకోవాలని అన్నారు.వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ కెసిజిఎఫ్ కార్యదర్శి పులిపాటి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య ప్రముఖులు నకరికంటి మంగపతి గుప్తా,సముద్రాల ఈశ్వరయ్య, కుంచం విజయలక్ష్మీ తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు.

## క్యాష్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ప్రతిభ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా 6 నుంచి 10 వ తరగతి వరకు నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లో స్థానిక శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ పరీక్ష లలో మేథమేటిక్స్ లో 25 మంది, ఫిజిక్స్ లో 18 మంది, కెమిస్ట్రీ లో 30 మంది మొత్తం 73 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు క్వాలిఫై అయ్యారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రాంగణములో ప్రిన్సిపాల్ సత్కరించారు. ప్రణాళికా బద్ధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్రీచైతన్య విద్యా సంస్థలు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటాయని ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఈ జిఎం మురళీకృష్ణ, ఆరీ ఐ రాజేష్ బాబు, సుధాకర్, ఇంఛార్జి శివాజీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఘనంగా మండల టీడీపీ అధ్యక్షుడు శివరామ్ జన్మదిన వేడుకలు

**పామర్రు నవంబర్ 1 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజవర్గం పరిధిలోని తోట్లవల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాం కార్యక్రమాలు ఏర్పాటు చేసిన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈడే రేణుకారావు, వల్లూరుపల్లి గణేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని శివరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు



**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్ :** పట్టణం లోని గాంధీ సెంటర్లో తెలుగు జాతి స్ఫూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని నీటితో శుభ్రపరచి వారి విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పూజారి రాజేష్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్రం, స్వపరిపాలన సాధికారత కావాలని నాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం తమిళుల పాలన నుండి తెలుగు వారికి ఆదరణ, ప్రాముఖ్యత లేక కునారిల్లుతున్న రోజుల్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 ఆరు రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి,దీక్షలోనే ఆత్మార్పణ చేశారన్నారు. వారి త్యాగ నిరతి, తెలుగు జాతి పట్ల ఆయన ప్రేమ, వాత్సల్యాలు ఎప్పటికీ తెలుగుజాతి మరువదు అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కామిసెట్టి వెంకటేశ్వర రావు, పోలిశెట్టి వరుణ్, గుడివాడ సాంబశివరావు, కొమ్మవరపు నరసింహ స్వామీ, తెప్పలి కోటేశ్వర రావు, పోలిశెట్టి వెంకటేష్, తాటి నరేంద్ర కుమార్, షేక్ రఫీ, షేక్ నాగుల్ పాల్గొన్నారు.

# చంద్రబాబు, బుద్ధ ప్రసాద్ ఫ్లెక్సీని దగ్ధం చేసిన వైసీపీ అభిమాని



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ లు కలిసి వున్న ఫ్లెక్సీని వైసీపీ అభిమాని బడే గౌతమ్ గురువారం రాత్రి దగ్ధం చేశారు. శుక్రవారం ప్రచార మాధ్యమాలలో వార్తను గమనించిన తెలుగుదేశం, జనసేన నేతలు ఆవేశంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం సీఐ గాజుల యువ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు మాట్లాడుతూ, రాజకీయాలలోకి వచ్చిన వెంటనే గుర్తింపు కోసం ఇటువంటి పనులు చేయడం సమంజసం కాదని, ఇదేవిధంగా మరోసారి ప్రయత్నం చేస్తే ఫిర్యాదు చేయడం కాదు. మా చేతనైనది మేము చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నేతలు పాల్గొన్నారు.

**వెంకటేశ్వర స్వామి తో ఆటలు వద్దు : సోషల్ మీడియాలో గౌతం**

సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై అపవాదులు సృష్టించిన కారణంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీలు దగ్ధం చేసినట్లు గౌతం పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం విషయంపై ఇండియా టుడే తన అధ్యయన ఫలితాలను బహిర్గతం చేసిందని, దేశంలోని ప్రముఖ దేవాలయాలలో ప్రసాదాల పై పరిశీలన చేసిన అనంతరం తిరుమల లడ్డు ప్రసాదంలో ఏ విధమైన జంతువుల కొవ్వు గాని వెజిటబుల్ ఫ్యాట్ కలవ లేదని స్పష్టం చేసిన విషయాన్ని బడే గౌతమ్ తెలిపారు. ఈ పరీక్షలో శ్రీరామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెస్టింగ్ సంస్థ ద్వారా నిర్వ హించారని, లడ్డు ప్రసాదం పూర్తిగా సురక్షితమైనదని అందులో కేవలం మామూలు పంచదార, పాలు, నెయ్యి వంటి ఇతర సాంప్రదాయ పదార్థాలే వాడారని నిర్ధారించి నట్లు చెప్పా రు. తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ఎటువంటి శాస్త్రీయ ఆధారం లేకుండా ఆరోపణలు రేకె త్తించి దీనితో భక్తులలో అనేక సందేహాలు ఆందోళనలు పడే విధంగా, హిం దువుల మనోభావాలు దెబ్బతినే విధంగా రాజకీయానికి సాక్షాత్తు కలియుగ దైవంగా పేరుగాంచిన వెంకటే శ్వర స్వామి వారి లడ్డు ప్రసాదమును ఆస రాగా తీసుకున్న చంద్రబాబు, బుద్ధ ప్రసాద్ కలిసి వున్న ఫ్లెక్సీ ని నిరసన తెలియజేస్తూ దగ్ధం చేసి, వెంకటేశ్వర స్వామి వారితో ఆటలు ఆడ వద్దు అంటూ గౌతమ్ హెచ్చరికలు జారీ చేసి, ప్రచారం మాధ్యమాలలో పోస్ట్ చేశారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో విఎంసి చేపట్టిన పనులలో పురోగతి ఉండాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో శాఖాధిపతులతో అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు. నగరంలో విఎంసి చేపట్టిన పనులు, ఎంతవరకు పనులు అయ్యాయి, ఇంకా ఏమేం పనులు చేపట్టాల్సిన ఉన్నది, వంటి విషయాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఇంజనీరింగ్ విభాగం వారు చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, ఎందులోనూ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీర్లు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. గత కౌన్సిల్లో తీసుకున్న తీర్మానాలపై అధికారులు తీసుకున్న చర్యలు, వాటి పురోగతి అడిగి తెలుసుకున్నారు. ప్రజల కోసం, నగర అభివృద్ధి తీర్మానించిన కౌన్సిల్ ప్రతిపాదనలపై అప్రమత్తంగా ఉంటూ, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటెండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, అసిస్టెంట్ కమిషనర్లు రెవెన్యూ, పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొడుతున్న బడే గౌతమ్‌పై చర్యలు తీసుకోవాలి

## కోడూరు మండల జనసేన పార్టీ నేతల డిమాండ్

## గౌతమ్‌పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన జనసేన నేతలు

**కోడూరు, మేజర్ న్యూస్ :** విద్వేషాలు రెచ్చగొడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్న అవనిగడ్డకు చెందిన బడే గౌతమ్ పై చర్యలు తీసుకోవాలని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు ఆ పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కోడూరు పోలీసు స్టేషన్ లో సిబ్బందికి ఫిర్యాదు కాపీని అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ తిరుపతి లడ్డూ అంశం పేరుతో బయటకు వచ్చిన గౌతమ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ల ఫ్లెక్సీని తగలబెట్టి, ఆ వీడియోను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయటం పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతమ్ చర్యలతో కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయనీ,ఇలాంటి చర్యలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా కార్యకర్తలను రెచ్చగొట్టేలా ప్రవర్తించిన గౌతమ్ పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, యర్రంశెట్టి దామోదర్ రావు, తోట సోమశేఖర రావు, సిద్దినేని అశోక్ నాయుడు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, జరుగు లక్ష్మణ,, తాత శ్రీరామ్ మూర్తి, అప్పికట్ల వినోద్, పూతబోయన లక్ష్మణ రావు, చందు రామాంజనేయులు,కోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





## బడే గౌతమ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**కోడూరు, మేజర్ న్యూస్ :** ప్రశాంతంగా ఉన్న దివిసీమలో వైసీపీ ముసుగులో అరాచకాలు సృష్టించటానికి, విద్వేషాలు రెచ్చగొట్టడానికి ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యుల చిత్రపటాలతో ఉన్న ఫ్లెక్సీలను నిప్పు అంటించిన బడే గౌతమ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జడ్పిటిసి సభ్యులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ చిత్రపటాల కు నిప్పు అంటించి దహనం చేసి వాటిని సామాజిక మాధ్యమాలలో ప్రసారం చేసిన అవనిగడ్డ గ్రామానికి చెందిన బడే గౌతం పై స్థానిక నాయకులతో కలిసి కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జున రావు, పూత బోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, లంకె రవి, తాతా శ్రీరామమూర్తి, గాదె రమేష్, నాగం రఘు, దావు చినబాబు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కాగిత ప్రసాద్, దావు మల్లీ, మహమ్మద్ ఇమ్రాన్, యార్లగడ్డ రమణ గుమ్మడి రవీంద్ర, చింతల రమేష్, తుంగల రాజేష్, పోతుల నాగరాజు, గాదే అనిల్, బండే వెంకటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు.

## బడే గౌతమ్ బాబు అరెస్ట్



**కోడూరు, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలంలోని పరచివర గ్రామం లో ఇల్లు కాలిపోయిన కుటుంబానికి పరామర్శ కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తున్న గౌతమ్ బాబును అరెస్టు చేసి అవనిగడ్డ పోలీసు స్టేషన్ కి తరలించిన అవనిగడ్డ సిఐ యువకుమార్.

## ఇల్లు దగ్నం అయిన బాధితుల్ని పరామర్శించిన వైసీపీ యువనేత గౌతమ్



**కోడూరు, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలంలో పరచివర గ్రామంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇల్లు దగ్నం అయిన బాధితుల్ని వైసీపీ యువనేత గౌతమ్ పరామర్శించి వారికి నిత్యావసర వస్తువులు, బియ్యం అందచేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకి నివాళులు




**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్:** భాషా ప్రయుక్త రాష్ట్రల కోసం అమరజీవి పొట్టి శ్రీ రాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి సాధించిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక రైతుపేట సెంటర్‌లో పొట్టి శ్రీ రాములు చిత్ర పటంనకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నందిగామ సభ్యులు మండల ఆర్యవైశ్య సభ్యులు, పట్టణం ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము విడిపోయిన రోజైన జూన్ 2న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా మార్చదలచ్చినట్లుగా వినికిడి. ఆ రోజు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయినది కానీ మన కొత్తగా ఏర్పడలేదు కావున నవంబర్ 1నే రాష్ట్ర అవతరణ దినోత్సవంగా కొనసాగించవలసినదిగా సందర్భంగా ప్రభుత్వమునకు విన్నవించారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు, కొత్త నాగ ప్రభాకర రావు,ప్రధాన కార్యదర్శి పం తంగి హనుమంత రావు కోశాధికారి,వుడత శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**కంచికచర్ల నవంబర్ 1 మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసు వారు తెలిపిన సమాచారం మేరకు కడియాల ప్రసాద్ అనే వ్యక్తి స్థానిక జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రసాద్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ప్రసాదు స్థానిక బాండ్స్ టైలర్ వద్ద టైలర్ గా పనిచేస్తూ ఉంటాడు. మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వాసుపత్రికి శవ పంచనామా కు తరలించారు. పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ధనలక్ష్మి సేవలు అభినందనీయం : గురుమూర్తి




**పామర్రు నవంబర్ 1 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్లవల్లూరు మండలం ఐలూరు గ్రామంలో పదవి విరమణ చేసిన ఉపాధ్యాయిని పామర్తి ధనలక్ష్మి అభినందన సభలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ధనలక్ష్మి పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరామ్, పాములలంక మాజీ సర్పంచ్ పాముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**గూడూరు, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం గూడూరులో వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద లబ్ధిదారులకు ప్రతినెల 1వ తేదీనే ప్రభుత్వం లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయాన్నే గూడూరు చేరుకుని యాదవుల రామాలయం సమీపంలోని వృద్ధులైన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి గొరిపర్తి లక్ష్మణరావు, గొరిపర్తి జయలక్ష్మి, బచ్చుల కృష్ణ లకు వృద్ధాప్య పింఛన్లు ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు., మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి కలెక్టర్ సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారులకు పంపిణీ



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి మండలంలో వివిధ గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పెడన నియోజవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి మహిళను మహాశక్తిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి







**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేదింటి మహిళను మహాశక్తి గా మార్చే సూపర్ సిక్స్ హామీల అమలుపై కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక విజయకృష్ణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో జరిగిన దీపం-2 ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు లు ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మహాశక్తి పథకంలో భాగమైన ఏడాదికి మూడు సిలిండర్ల గ్యాస్ ఉచితంగా ఇస్తామన్న మాట నిలబెట్టుకుంటూ పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లకు నియోజకవర్గ పేదల తరపున ధన్యవాదములు తెలిపారు. పేదవారికి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఎంత ఖర్చైనా భరించేందుకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వంటింట్లో కట్టెల పొయ్యి కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న శ్వాస కోస ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు గమనించి 1999లో దీపం పథకం ప్రవేశపెట్టి పేద మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన చంద్రబాబు నేడు పేదలపై వంటగ్యాస్ భారం తగ్గించేందుకు ఏడాదికి మూడు సిలిండర్ల ఉచిత గ్యాస్ అందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం తమ ప్రభుత్వం రూ.2,684 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు నాలుగు లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలుపై వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినప్పటికీ తమ ప్రభుత్వం ఒక్కో హామీని సమర్థవంతంగా అమలు చేసుకుంటూ ప్రజాభిమానాన్ని మరింతగా పెంచుకుంటుందని తెలిపారు. అనంతరం విజయ్ కృష్ణ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మత్తి శ్రీనివాసరావు అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఎంపీపీలు తుంగల సుమతి, రావి దుర్గావాణి, కోట విజయ రాధిక, ఎంపీడీఓ మరియా దేవీ, అవనిగడ్డ, నాగాయలంక తహసీల్దార్లు నాగమల్లేశ్వరరావు, హరనాథ్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, బీజేపీ అవనిగడ్డ మండల అధ్యక్షురాలు బచ్చు విజయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, కే.కొత్తపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల నరసయ్య, సింహాద్రి పవన్, బచ్చు రఘునాథ్, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



**అవనిగడ్డ. మేజర్ న్యూస్ :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమైక్యతా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ పి.రేఖా రాణి మాట్లాడుతూ 562 స్వదేశీ సంస్థానాలను భారతదేశ యూనియన్ లో విలీనం చేసిన ఉక్కు మనిషి పటేల్ గారని, ఆయనన ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అన్నపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడంతో పటేల్ చూపిన చొరవ, తెగువ ఎప్పటికీ గుర్తుంచుకోదగినవని. అలాంటి స్వాతంత్ర్య సమరయోధుని జయంతి కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ద్వారా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయాధికారి విజయశ్రీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దీపావళి రోజున విషాదకర ఘటనలు

## వేర్వేరు ప్రమాదాలలో ముగ్గురు మృతి





**పామర్రు నవంబర్ 1 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని రెండు జాతీయ రహదారులపై జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటనలు దీపావళి పండుగ రోజున చోటుచేసుకు న్నాయి. మండల పరిధిలోని పామర్రు - కత్తిపూడి జాతీయ రహదారిపై కొండయ్యపాలెం గ్రామం వద్ద అదుపుతప్పిన కారు రోడ్డుపక్కనే గల కాలువలోకి దూసుకుపోయింది. గుడివాడ నుండి పామర్రు వైపు వస్తున్న ఏపీ16 బియం 4471 నెంబర్ గల కారు ప్రమాదానికి గురైంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు జల సమాధి అయ్యారు. స్థానికులు హుటాహుటిన కారును బయటకు లాగి వారిని రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే కారులో ఉన్న ఇరువురు వ్యక్తులు మృతి చెందారు. విజయవాడకు చెందిన చలసాని శివరామకృష్ణ (48), దావులూరు కు చెందిన తుమ్మల గోపాలకృష్ణ (50)గా వీరిని గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పామర్రు సీఐ వి. శుభాకర్ తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిపై కురుమద్దాలి ఫ్లైఓవర్ వద్ద ఏపీ16డిపి 9334 నెంబర్ గల కారు టైరు పంచర్ కావడంతో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి వీరపనేని గూడెంకు చెందిన కోడూరి సింహాద్రి హరిప్రసాద్ గా గుర్తించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పామర్రు సీఐ వి.శుభాకర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ రెండు సంఘటనలపై కేసులు నమోదు చేసి పామర్రు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదర్శ సౌర గ్రామాలను గుర్తించండి..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆదర్శ సౌర గ్రామాల ఏర్పాటుకు అర్హత ఉన్న గ్రామాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆదర్శ సౌర గ్రామాల ఏర్పాటుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌరశక్తిని ప్రోత్సహించేందుకు జిల్లాకు ఒక సౌరశక్తితో పనిచేసే గ్రామాన్ని రూపొందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి–సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన ఆదర్శ సౌర గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆదర్శ సౌర గ్రామాల కోసం మొదటిగా జిల్లాలో 5 వేలు పైబడి జనాభా కలిగిన ఐదు రెవెన్యూ గ్రామాలను వచ్చే సమావేశం నాటికి గుర్తించాలని సూచించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ భవనాలు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా పథకాలు తదితర విద్యుత్ వినియోగానికి సంబంధించిన వాటికి పూర్తి స్థాయిలో సౌరశక్తి ఫలకాలు అమర్చడం జరుగుతుందన్నారు. ఆరు నెలల సమయం గడిచిన అనంతరం పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఆధారంగా ఆదర్శ సౌర గ్రామాన్ని గుర్తించడం జరుగుతుందన్నారు. ఎంపికైన ఆదర్శ సౌర గ్రామానికి కేంద్ర ఆర్థిక సహాయం కింద రూ.కోటి నిధులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం సత్యానందం, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, పీఎం సూర్య ఘర్ పథక నోడల్ అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల హామీని తప్పక నెరవేరుస్తాం



**పెడన, మేజర్ న్యూస్ :** కోటపై ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ పథకాల హామీని తప్పక నెరవేరుస్తామని నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు పట్టణంలో నవ్య భారత్ గ్యాస్ కంపెనీ దగ్గర దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ అర్హులైన వారి ఇంటికెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించి, సూపర్ సిక్స్ లో ఉన్న ప్రతి హామీని నెరవేరుస్తాం రాష్ట్ర ప్రజలందరూ ఒక మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని తెలియజేశారు. అప్పుడు దీపం 1.0, ఇప్పుడు దీపం 2.0 నాడు, తన తల్లి కట్టెల పొయ్యితో పడుతున్న కష్టం చూసి, రాష్ట్రంలో ఏ తల్లీ కూడా ఇబ్బంది పడకూడదని, దీపం పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ ఉండేలా, దీపం 1.0ని జూలై 9, 1999న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారన్నారు. నేడు, 25 ఏళ్ళ తరువాత, ఆయన సంకల్పం నెరవేరి ప్రతి ఇంట్లో గ్యాస్ ఉంది. గ్యాస్ ధరలు అధికంగా ఉండటంతో, పేద ప్రజలకు ఊరటనిచ్చేలా, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ, దీపం–2 పథకాన్ని నేటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు,హన్ను, సీరం ప్రసాదు, పంచకర్ల సురేష్,చందన నారాయణరావు, కునపరెడ్డి రంగయ్య, ఊచ వెంకయ్య, ఇంచార్జ్ తాసిల్దార్ అనిల్, తదితరులు ఉన్నారు.

# ఇంటికి దీపం ఇల్లాలు

**చంద్రబాబు ఎప్పుడు మహిళా పక్షపాతి**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





**నందిగామ, నవంబర్ 1, మేజర్ న్యూస్ :** పట్టణం పాత బస్టాండ్ బాబు జగజీవన్ రామ్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి దీపం పథకం – 2 ను ప్రారంభించి లబ్ధిదారులకు ఉచితముగా మూడు గ్యాస్ సిలిండర్లను శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులను చూడగానే చాలా సంతోషం కలిగింది ఏ విషయమైనా ఉపాధ్యాయులు చాలా స్పష్టముగా వివరించగలరు. దేశమంతటా దీపావళి నిన్న వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ముందుగానే వచ్చేసింది కూటమి ప్రభుత్వ హామీలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి ఉచితముగా మూడు గ్యాస్ సిలిండర్లను ప్రకటించిన నాడే దీపావళి పండుగ వచ్చేసింది. అధికారంలోకి రాగానే మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి ఈరోజు కూటమి ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబునాయుడు అమలులోకి తీసుకువచ్చారు. నందిగామ నియోజకవర్గం మొత్తం మీద 70 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారికి ఉచితంగా ఈ మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి విన్నవించే విషయం ఏదైనా సమయం దాటిన తర్వాత ఏమి చేయలేము ప్రతి ఒక్కరు కాలాతీతం అవ్వకుండానే రిజిస్ట్రేషన్లు నమోదు చేయించుకోండి. రాష్ట్ర ప్రభుత్వం ఈ పూర్తి భారాన్ని భరిస్తూ ఇప్పటికే 847 కోట్ల రూపాయలు ఈ పథకానికి నిధులు కేటాయించి ఖర్చు చేయడం జరిగినది. రాష్ట్ర మహిళలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని మహిళలకు ఎప్పుడు పెద్దపీట వేస్తారు. కోటి మంది సభ్యులతో డ్వాక్రా వ్యవస్థను రాష్ట్రానికి తీసుకువచ్చిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడువంటింటికే పరిమితమైన మహిళను వంట ఇల్లు దాటి ఈనాడు బ్యాంకుల దిశగా అడుగులు వేసి దరఖాస్తులను సైతం త్వరితగతిన పూర్తి చేసే విధంగా మహిళలను తీర్చిదిద్దిన పుణ్యం నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుంది. తన తల్లి పడిన కష్టాలను చూసిన నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఏ మహిళా కూడా ఇటువంటి కష్టాలు పడకూడదని తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీపం పథకం 1 కింద గ్యాస్ కనెక్షన్లను తీసుకువచ్చారు. గతంలో గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇస్తే ఇప్పుడు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. రేపు మీరు తొలిసారిగా ఏదైనా వంటకం చేసే ముందుగా నారా చంద్రబాబునాయుడు నరేంద్ర మోడీ కొణిదల పవన్ కళ్యాణ్ ని గుర్తు తెచ్చుకొని వంటకం పూర్తి చేసి దేవునికి నైవేద్యంగా పెట్టాలని కోరుకుంటున్నాను. సూపర్ సిక్స్ హామీలలో మొదటి హామీ పెన్షన్ పెంపుదల వస్తూ వస్తూనే బాబు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచారు. ఈరోజు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు. ఉచిత ఇసుకను తీసుకువచ్చి ప్రతి ఒక్క కార్మిక సామాన్య పేద వర్గాల వారి బ్రతుకులలో ఆనందాలను నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారు. అతి కొద్ది రోజుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం కూడా రానున్నదని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట పుష్కర ఘాట్ వద్ద సౌకర్యాలు కల్పించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం పుణ్య స్నానాల నిమిత్తం వచ్చే భక్తుల సౌకర్యార్థం కొత్తపేట పుష్కర ఘాట్ ను బాగు చేయించాలని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విక్కుర్తి శ్రీనివాస్ పంచాయితీ అధికారులను కోరారు. శుక్రవారం పంచాయతీ శివారు కొత్తపేట పుష్కర ఘాట్ ను ఆయన పరిశీలించారు. కార్తీక పుణ్యస్నానాలకు వచ్చే మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ముఖ్యంగా గాజు పెంకులు తొలగించి లైట్లను ఏర్పాటు చేయాలని శ్రీనివాస్ పంచాయితీ అధికారులను కోరారు.

## రోడ్లపై ఉన్న ఆవులను నియంత్రించాలి




**పెడన మేజర్ న్యూస్ :** పట్టణ పురపాలక సంఘ పరిధిలో మెయిన్ రోడ్డులో సంచరిస్తున్న ఆవులు గేదెలను దయచేసి వాటి యజమానులు జాగ్రత్త ఊహించి పశువులను బహిరంగంగా తిరగకుండా అరికట్టుకోవాల్సిందిగా మున్సిపల్ చైర్మన్ కు, మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు ను పలువురు కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు పట్టణంలో కొంత మంది రైతులు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్లో మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని పశువులను బందులు దొడ్డులో ఉంచి ఉన్నావని వెంటనే ఆ యొక్క పశువుల యజమానులు 24 గంటల లోపు సంజాయిషి చెప్పి వాటిని విడిపించుకోవలసిందిగా లేని పక్షంలో ఆ పశువులను గోశాలకు తరలించడం జరుగుతుంది అనితెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం మాది



**పామర్రు నవంబర్ 1 మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో తమ ప్రభుత్వం సఫలీకృతమైందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల కేంద్రమైన పామర్రు లో శుక్రవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ హామీ ఇచ్చిన విధంగా నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్నామన్నారు. గతంలో మూడు నెలల బకాయిలు కూడా అందించిన ఘనత తమ ప్రభుత్వందే అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వం తమదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ విషయాలను గమనించి తమకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ కుమార్, పరసా సుబ్రహ్మణ్యం, వీరంకి వెంకటేశ్వరావు తాసిల్దార్ రవికాంత్, ఎండిఓ కె. జ్యోతి లతోపాటు తెలుగుదేశం, జనసేనపార్టీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఘంటసాలపాలెంలో (వేమూరి గోపాల్ నగర్) శుక్రవారం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది అందించిన వివరాల మేరకు ఉప్పులేటి సుదర్శన్ దంపతులు అర్ధరాత్రి నిద్రిస్తుండగా ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కావటంతో బయటకు రావడం జరిగింది. అందరూ చూస్తుండగానే పూర్తిగా ఇల్లు కాలి బూడిద అయిపోయింది. కట్టు బట్టలతో బయటకు రావటం సూపర్లను కలచివేసింది, ఈ లోటు పూడ్చలేనిది.

# పేదల కళ్లల్లో వెలుగులే లక్ష్యంగా పెన్షన్ల పంపిణీ



**అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాం**

**రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నవారు విమర్శలు చేయడం సిగ్గుచేటు**

**త్వరలోనే కొత్త పెన్షన్ల మంజూరుకు శ్రీకారం**

**పేదల ఆదాయం పెరగాలి..**

**ప్రజల జీవన ప్రమాణాలు మారాలి**

**పెన్షన్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదల కళ్లల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం చిలకలపూడి ఐదో డివిజన్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి పాల్గొన్నారు. మంచంపై నుండి కదల్లేని దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు సహా అన్ని వర్గాల పెన్షన్ దారుల కళ్లల్లో కనిపిస్తున్న సంతోషం అనిర్వచనీయం అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే నాడు ఎన్టీఆర్ పెన్షన్ల వ్యవస్థను ప్రారంభించారన్నారు. 2014-19 అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 మాత్రమే ఉన్న పెన్షన్ ఏకంగా రూ.1800 పెంచి రూ.2000 చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. తర్వాత వచ్చిన పాలకులు రూ.3000 పెన్షన్ హామీని ఐదు సంవత్సరాల పాటు నాన్చి నాన్చి.. ప్రజల్ని దగా చేశారు. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రాగానే హామీ మేరకు రూ.4000 చేయడమే కాకుండా ఏప్రిల్ నుండే పెన్షన్ అమలు చేశాం. జగన్ రెడ్డి చేసిన పాపాలు, దుర్మార్గాల కారణంగా వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టిపోయాయి. రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయింది. వాటిని సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతున్నాం. ప్రతి నెలా రూ.2700 కోట్లను పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఉద్దేశ్యపూర్వకంగా పెన్షన్లు రద్దు చేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే పెన్ష న్లు అమలు చేశాం. ఈ రోజునే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా ప్రారంభించాం. రేపటి నుండి గుంతల రోడ్ల నుండి రాష్ట్రానికి విముక్తి కల్పించే పథకా నికి శ్రీకారం చుట్టాం. పంచాయతీల్లో కూడా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగా లు కల్పించాలని శ్రమిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో ఏపీకి స్వర్ణయుగం సాకారం చేస్తాం. ప్రస్తుతం విద్యుత్ రంగంలో ఎదురవుతున్న అవస్థలకు కారణం గత పాలకుల నిర్ణయాలే. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో 19వేల మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తిని సాకారం చేస్తే.. జగన్ రెడ్డి ఐదేళ్లు విద్యుత్ ఉత్పత్తి చేయకుండా ధరలు పెంచి, కొనుగోలు చేసి దోచుకున్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తోంది. సోలార్, విండ్, పంపింగ్ పవర్‌తో పాటుగా గ్రీన్ ఎనర్జీకి కూడా శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతల్లేకుండా చూస్తు న్నాం. భవిష్యత్ అవసరాలకు ఇబ్బందులు లేకుండా ఉత్పత్తి పెంచేలా ప్రణాళి కలు రూపొందించాం. పారిశ్రామిక పాలసీకి కూడా శ్రీకారం చుట్టాం. సామా న్యులు కూడా పరిశ్రమలు పెట్టి, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిం చాలని నిర్ణయించుకున్నాం. త్వరలోనే మచిలీపట్నంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు.ప్రారంభించబోతున్నాం. ప్రజలపై ఎలాంటి భారం లేకుండా విద్యుత్ ఉత్పత్తి పెంచి, తద్వారా చార్జీలు కూడా తగ్గించి చూపిస్తామని మంత్ర కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.





## పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన పొట్టి శ్రీరాములు కి మండల ఆర్య సంఘం, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. స్థానిక పోలీస్ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మానేపల్లి ప్రవీణ్, కోశాధికారి చిట్టా ప్రసాద్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి మానేపల్లి పిచేశ్వరరావు రెడ్ క్రాస్ నెంబర్ కోడూరు శ్రీనివాసరావు, మాడిశెట్టి శ్రీనివాసరావు వేముల వెంకటేశ్వరరావు, భూపేష్, మెడికల్ అసోసియేషన్ కొనకల రామ్మోహన్ పాల్గొనగా కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఘంటసాల రాజమోహన్రావు పర్యవేక్షించారు.



**పదవీ విరమణ పొందిన వారికి**

## ఆత్మీయ వీడ్కోలు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శుక్రవారం పదవీ విరమణ చేయనున్న ఆరుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి.లు గౌతమీ షాలి, కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులు కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేయు అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సి.ఎస్.బి. సబ్‌ఇన్స్పెక్టర్‌అఫ్ పోలీస్ డి.ఆనంద్ కుమార్, సి.ఏ.ఆర్ రిజర్వ్ సబ్‌ఇన్స్పెక్టర్ ఆర్.రామనాథం, మాచవరం అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ కె.పెద్దిరాజులు, గుణదల అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ కె. ఇమ్మానియేల్, సి.సి,ఎస్ హెడ్ కానిస్టేబుల్ డి.వి.శ్రీనివాసరావు, హోంగార్డు ఎస్.ప్రసాద్ పదవీవిరమణ పొందారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి.లు గౌతమీ షాలి, కృష్ణ మూర్తి నాయుడు, ఏ.ఆర్.ఏ.సి.పి. డి.ప్రసాదరావు, ఏ. ఓ. సునీత, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, పదవీవిరమణ చేయుచునన్న పోలీసుల కుటుంబాలు, అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన తప్పనిసరి

**ఎస్ఐ అర్జున్**

**పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం ఏసీపీ రవికిరణ్ సూచనలతో, సీఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ అర్జున్ పెనుగంచిప్రోలు కేంద్రంలో సైబర్ నేరాల నివారణ, ప్రాముఖ్యత కోసం 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబర్ గురించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నేరుగా స్థానిక ప్రజలతో ఎస్ఐ అర్జున్ మాట్లాడారు... ప్రస్తుతం కాలంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన లేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించి, వారిని సైబర్ మోసగాళ్ల నుంచి వారిని వారే రక్షించుకునేలా తయారు చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అని ఎస్ఐ అర్జున్ అన్నారు.

## బీసీ ఐక్యవేదిక నూతన అధ్యక్షులు పీవీఎల్ఎన్ రాజు

**అభినందనలు తెలిపిన సినీనటులు సుమన్**



**విజయవాడ మేజర్ న్యూస్ :** నగర బిసి ఐక్యవేదికకు త్వరలో జరగనున్న నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగరానికి విచ్చేయవలసినదిగా నగర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు, విశ్రాంత సహాయ వాణిజ్య పన్నుల అధికారి పివిఎస్ఎన్ రాజు సుమన్‌ని ఆహ్వానించారు. శుక్రవారం ఉదయం దీపావళి పర్వదినాన హైదరాబాద్ టోలిచౌకిలోని సుమన్ స్వగృహానికి వెళ్లి, ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి, నగర బిసి ఐక్యవేదిక నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఒక ఆదివారం కేటాయించవలసినదిగా వారిని కోరారు. అంతట సుమన్ వీలు చూసుకుని తప్పకుండా వస్తాను అని తెలియజేసి పూర్వపు రాష్ట్ర ఎన్జీవో నాయకుడిగా, ముదిరాజ్ మహాసభ నాయకులుగా, బిసి ఐక్యవేదిక వ్యవస్థాపకులలో ఒకరిగా అనుభవం ఉన్న మీరు అధ్యక్షులు కావడం సంతోషమని రాజు ని అభినందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసి వర్గాల ప్రధాన సమస్యలను, వారి హక్కులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయమని, నూతన కమిటీలో బీసీలలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఇచ్చి, అందర్నీ కలుపుకోవాల్సిందిగా సూచనలు ఇచ్చారు.

## 12వ డివిజన్‌లో పెన్షన్లు పంపిణీ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** మున్సి పల్ కమిషనర్ ఆదే శాల మేరకు సచివాలయం సిబ్బందితో కలిసి నెలవారీ పింఛన్‌లను 12వ డివిజన్ ప్రత్యేక అధికారి వసీం బేగ్ చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999